ఎంజీయూలో పలు విభాగాలకు అధికారుల నియామకం

రామగిరి, జనవరి 23 :మహాత్మాగాంధీ యూనివర్సిటీలో పలు విభాగాలకు అధికారులను నియమిస్తూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా వర్సిటీ రసాయనశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.ప్రశాంతి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిగా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.హరీశ్‌కుమార్, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా వర్సిటీ మేనేజ్‌మెంట్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.లక్ష్మీప్రభను నియమించారు. వీరు ఏడాది పాటు పదవుల్లో కొనసాగనున్నారు.

హాలియా డిగ్రీ కాలేజీలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

హాలియా, జనవరి 23 : హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంగ్లిష్-1, కామర్స్ -1 సబ్జెక్ట్‌లను బోధించుటకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పగడి రంగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడునని, సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఈ నెల 27న సాయంత్రం 4 గంటల్లోపు తమ దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని సూచించారు. వివరాలకు 9440208972 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

53,54,791

ఇదీ ఉమ్మడి జిల్లాలో వివిధ పథకాల కోసం లబ్ధిదారుల దరఖాస్తులు

- ఒక్కో అప్లికేషన్‌లో ఇద్దరు నుంచి నలుగురు
- ఒక్కో వ్యక్తి రెండు, మూడు పథకాలకు అర్హులు
- అత్యధికంగా రూ. 2,500 స్కీమ్ కోసం వినతులు
- ఆ తర్వాతి వరుసలో సబ్సిడీ గ్యాస్, ఫ్రీ కరెంట్, ఇండ్లు
- ఇటీవల 11,79,035 దరఖాస్తుల కంప్యూటరైజ్డ్ పూర్తి
- క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పరిశీలన ఎప్పుడో..?

ఆరు గ్యారెంటీల పథకాల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమం పూర్తయ్యింది. ఉమ్మడి జిల్లాలో వివిధ పథకాల కోసం 53,54,791 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా రూ. 2,500 పథకం కోసం వినతులు పెట్టుకున్నారు. ఆ తర్వాత సబ్సిడీ గ్యాస్, ఫ్రీ కరెంట్, ఇండ్ల కోసం అప్లికేషన్‌లో టిక్ చేశారు. 11,79,035 దరఖాస్తుల కంప్యూటరైజేషన్ జరిగి వారం గడుస్తున్నా తదుపరి కార్యాచరణపై ఇంకా స్పష్టత రాలేదు.

– యాదాద్రి భువనగిరి, జనవరి 23 (నమస్తే తెలంగాణ)

ప్రజాపాలన దరఖాస్తులు ఇలా..

అంశం	యాదాద్రి	నల్లగొండ	సూర్యాపేట
ఆన్‌లైన్ అయిన దరఖాస్తులు	2,89,682	5,35,152	3,75,093
రూ. 2,500 పథకం	2,32,053	4,58,711	3,18,053
సబ్సిడీ గ్యాస్	2,30,412	4,60,336	3,26,383
రైతు బంధు	1,22,084	2,60,149	1,60,334
కౌలు బంధు	7,316	16,498	12,056
వ్యవసాయ కూలీలు	1,29,723	2,87,062	2,31,263
ఇండ్లు	2,06,530	4,41,603	3,16,884
250 గజాలు (అమరులు)	388	748	589
250 గజాలు (ఉద్యమ కారులు)	2,616	3,792	3,161
ఫ్రీ కరెంట్	2,09,899	3,79,242	2,75,272
దివ్యాంగుల పింఛన్లు	8,351	15,292	10,623
ఇతర పింఛన్లు	57,299	95,604	74,465
మొత్తం	12,06,671	24,19,037	17,29,083


నల్లగొండలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తున్న సిబ్బంది (ఫైల్)

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారంలోకి వచ్చాక ఆయా పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరింది. ఇందుకోసం గత నెల 28వ తేదీన ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెలు, పట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఈ నెల 6న దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియగా, వాటిని 17వ తేదీ వరకు ఆన్‌లైన్ చేశారు. యాదాద్రి జిల్లాలో మొత్తంగా 2,68,790 దరఖాస్తులను కంప్యూటరైజ్డ్ చేశారు. ఒక్కో దరఖాస్తులో కుటుంబంలోని నలుగురైదుగురు వ్యక్తులు కూడా దరఖాస్తు చేసుకున్నారు. ఇందులోనూ ఒకే వ్యక్తి రెండు, మూడు పథకాల కోసం టిక్ చేశారు. దీంతో వివిధ పథకాల కోసం మొత్తంగా 12,06,671 లబ్ధిదారులుగా దరఖాస్తుల్లో పేర్కొన్నారు.

రూ. 2,500 పథకం కోసం మస్తుగా..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని వాగ్దానం చేసింది. దీంతో ప్రజాపాలన దరఖాస్తుల్లో అత్యధికంగా 2,32,053 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత సబ్సిడీ గ్యాస్ కోసం 2,30,412, ఫ్రీ కరెంట్ కోసం 2,09,899, ఇండ్ల కోసం 2,06,530, రైతు బంధు కోసం 1,22,084, కౌలు బంధు కోసం 7,316, దివ్యాంగ పింఛన్లకు 8,351, ఇతర పింఛన్లకు 57,299, ఉద్యమ కారులకు 250 గజాల కోసం 2,616 దరఖాస్తులు వచ్చాయి.

క్షేత్రస్థాయి పరిశీలన ఎప్పుడో..?

ఇటీవల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యింది. ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని ఇప్పటికే అధికారులు పేర్కొన్నారు. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు..? ఏయే పథకానికి దరఖాస్తు చేసుకున్నారు..? అర్హులా కాదా..? ఆస్తులెన్ని..? తదితర అంశాలను పరిశీలిస్తారని తెలిపారు. కానీ ఆన్‌లైన్ ప్రక్రియ ముగిసి వారం గడుస్తున్నా దీనికి సంబంధించి ఎలాంటి కార్యక్రమం ప్రారంభించలేదు. ఎప్పుడు చేస్తారనే స్పష్టత కూడా లేదు. దీంతో దరఖాస్తులు ఎప్పుడు పరిశీలిస్తారో..? పథకాలను ఎప్పుడు అమలు చేస్తారో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నల్లగొండ, సూర్యాపేటలో ఇలా..

నల్లగొండ జిల్లాలో 5,35,152 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. ఇందులో అత్యధికంగా సబ్సిడీ గ్యాస్ కోసం 4,60,336 దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత 2,500 పథకం కోసం 4,58,711, ఇండ్లు 4,41,603, ఫ్రీ కరెంట్ కోసం 3,79,242, రైతు బంధు కోసం 2,60,149 అప్లికేషన్లు వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 3,75,093 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశారు. ఇందులో అత్యధికంగా సబ్సిడీ గ్యాస్ కోసం 3,26,383 అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఆ తర్వాత 2,500 పథకం కోసం 3,18,053, ఇండ్ల కోసం 3,16,884, ఫ్రీ కరెంట్ కోసం 2,75,272 దరఖాస్తులు వచ్చాయి.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్త చేస్తున్న దళిత సంఘాల నాయకులు, మహిళలు

దళిత ప్రజాప్రతినిధిపై అవిశ్వాసం దుర్మార్గం

సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసాన్ని నిరసిస్తూ దళిత సంఘాల నిరసన

బొడ్రాయిబజార్, జనవరి 23 : సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణపై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసంహరించుకోవాలని దళిత సంఘాల నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. దళిత మహిళా ప్రజాప్రతినిధిపై పెట్టిన అవిశ్వాసాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 9వ వార్డు ప్రజలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తప్పెట్ల శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చింతలపాటి చిన్న శ్రీరాములు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గుండగాని నాగభూషణం మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణపై అవిశ్వాసం అగ్ర వర్గాల కుట్రపూరిత చర్య అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఈ అవిశ్వాసాన్ని తిప్పి కొట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దళిత మహిళపై అవిశ్వాసం పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. సూర్యాపేటను శుభ్రం చేసేందుకు దళితులు కావాలి కానీ.. పీటంపై కూర్చునేందుకు పనికిరారా? అని ప్రశ్నించారు. జనరల్ స్థానంలో దళిత మహిళకు అవకాశం కల్పిస్తే జీర్ణించుకోలేని అగ్ర కులాల నాయకులు ఎలాగైనా దింపాలని పన్నాగాలు పన్నారని విమర్శించారు. 15శాతం ఉన్న అగ్ర కులాలు 85శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలను శాసిస్తామంటే ఊరుకునేది లేదని, ఐక్యంగా ఉండి దెబ్బకు దెబ్బ కొడుతామని హెచ్చరించారు. దళిత చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసాన్ని ఉపసంహరించుకోవాలని, లేకుంటే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా, పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బొల్లెద్దు దశరథ, గోపయ్య, బోడ శ్రీరాములు, పాలడుగు పరశురాం, దాసరి దేవయ్య, అఖిల్, వెంకన్న, రవి, నర్సయ్య, సందీప్‌యాదవ్, కౌసల్య, ఉప్పలమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

దళిత బంధు నిధులు విడుదల చేయాలి

కలెక్టరేట్ వద్ద లబ్ధిదారుల ధర్నా

దళిత బంధు నిధులు విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

సూర్యాపేట, జనవరి 23 : తుంగతుర్తి నియోజకవర్గంలోని దళిత బంధు లబ్ధిదారులందరికీ నిధులు విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో పథకం లబ్ధిదారులతో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గత ప్రభుత్వం దళిత బంధు పథకం లబ్ధిదారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జంతువుల పరిశీలనకోసం అటవీశాఖ రూ.27 లక్షలతో కొనుగోలు చేసిన వాహనాలను నాగార్జునసాగర్ ఫారెస్ట్ ఆఫీస్‌లో వారు ప్రారంభించారు. కార్యక్రమంలో చీఫ్ కంజర్వేటర్ క్షితిజ, కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాని, జిల్లా ఫారెస్ట్ అధికారులు రాజేశ్వరి, రోహిత్, డివిజనల్ అధికారులు సర్వేశ్వర్, తిరుమలరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అటవీ జంతువుల సంరక్షణకు చర్యలు

ముగిసిన నేషనల్ కన్జర్వేషన్ అథారిటీ అధికారుల పర్యటన

నాగార్జునసాగర్ ఫారెస్ట్ ఆఫీస్‌లో 27 లక్షలతో కొనుగోలు చేసిన వాహనాలను ప్రారంభిస్తున్న అధికారులు యోగేశ్, అలోక్ కుమార్

నందికొండ, జనవరి 23 : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ సంరక్షణ, పులులు సంతతి పెంపుపై నేషనల్ కంజర్వేషన్ అథారిటీ సభ్యులు యోగేశ్, అలోక్ కుమార్ వారం రోజులుగా చేపట్టిన పర్యటన మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో ఉందన్నారు. ఫారెస్ట్‌లో జంతువుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు తెలిపారు. వీటిని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జంతువుల పరిశీలనకోసం అటవీశాఖ రూ.27 లక్షలతో కొనుగోలు చేసిన వాహనాలను నాగార్జునసాగర్ ఫారెస్ట్ ఆఫీస్‌లో వారు ప్రారంభించారు. కార్యక్రమంలో చీఫ్ కంజర్వేటర్ క్షితిజ, కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శివాని, జిల్లా ఫారెస్ట్ అధికారులు రాజేశ్వరి, రోహిత్, డివిజనల్ అధికారులు సర్వేశ్వర్, తిరుమలరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ కలెక్టర్ హరిచందన

- కలెక్టర్ హరిచందన

నల్లగొండ రూరల్, జనవరి 23 : ప్రజల అవసరాల మేరకు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనుల చేపట్టాలని కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు,పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 8 మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రారంభించాల్సిన పనులు,ప్రతిపాదిత పనులు,బడ్జెట్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుకున్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్, నల్లగొండ ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ రవి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, ఈఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ -శ్రమ్ పోర్టల్ నమోదు చేయాలి

అసంఘటితరంగ కార్మికులందరికీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారి వివరాలను ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన అధికారులకు సూచించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలపై కలెక్టరేట్‌లో ఆమె సమీక్షించారు. ఈ పథకం ద్వారా చేరిన ప్రతి ఆ సంఘటిత కార్మికుడికి ప్రత్యేక గుర్తింపు కార్డు (యూనివర్సల్ ఐడెంటికిఫికేషన్ నంబర్‌తో కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్డు ఉంటే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు , వివిధ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. సమావేశంలో కార్మికశాఖ డీసీ. రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

రద్దీకి అనుగుణంగా బస్సులను నడుపాలి

ఆర్టీసీ ఈడీ పురుషోత్తం నాయక్

ఆర్టీసీ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న పురుషోత్తం నాయక్

నల్లగొండ సిటీ, జనవరి 23 : ఆర్టీసీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆటంకం లేకుండా కొనసాగించాలని ఆర్టీసీ ఈడీ పురుషోత్తం నాయక్ తెలిపారు. నల్లగొండకు వచ్చిన ఆయన మంగళవారం బస్టాండ్‌లోని పలు విభాగాలను పరిశీలించారు. ఆనంతరం రీజియన్‌లోని పలు డిపోల డీఎంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహలక్ష్మి పథకంతో బస్సుల్లో రద్దీ పెరిగిందని, దానికి అనుగుణంగా అధికారులు బస్సులు నడుపాలన్నారు. బస్టాండ్‌లలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు. బస్టాండ్ స్టాళ్లల్లో వస్తువులు ఎంఆర్‌పీ రేట్లకు అమ్మేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొత్త బస్సులను కొనుగోలు చేస్తుందని, త్వరలో రీజియన్ వ్యాప్తంగా నూతన బస్సులు రానున్నాయని తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంపునకు ఖాళీ స్థలాలు షాపులు అద్దెకు ఇచ్చి ఆదాయం పెంపుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ఎం శ్రీదేవి, డీవీఎంలు మాధవి, శివశంకర్, డీఎంలు రాంమోహన్‌రెడ్డి, పాల్, రాజీవ్‌ప్రేమ్‌కుమార్, హర్ష, వెంకటమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయిని తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

- రూ.26.70 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

చౌటుప్పల్, జనవరి 23 : గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహేశ్వరం ఎస్ఓటీ బృందం, చౌటుప్పల్ పోలీసులు కలిసి సోమవారం రాత్రి పంతంగి టోల్‌ప్లాజా వద్ద పట్టుకున్నారు. వారి వద్ద రూ.27.70లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్ సీఐ ఎస్.దేవేందర్ మంగళవారం వాటి వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘాజియాబాద్ జిల్లా సాహిబాబాద్ గ్రామానికి చెందిన మహ్మద్ రాయిస్ హాఫ్రిద్ రిక్షా పుల్లర్‌గా(ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన వ్యాపారం) పనిచేసే వాడు. మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లా కుడారి గ్రామానికి చెందిన డ్రైవర్ మిథ్లేస్ సింగ్‌తో కలిసి వ్యాపారం చేసేవాడు. వీరికి న్యూ ఢిల్లీ చెందిన ఓ డ్రగ్స్ వ్యాపారితో పరిచయం ఏర్పడింది. అతడు గంజాయిని రవాణా చేస్తే భారీగా నగదు అందజేస్తానని వీరికి హామీ ఇచ్చాడు. అతడి సూచనల మేరకు ఈ నెల 22న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రికి వెళ్లి గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ మీదుగా న్యూఢిల్లీకి తరలిచేందుకు బయలుదేరారు. ఈ క్రమంలో పోలీసులు పక్కా సమాచారంతో మార్గమధ్యంలో పంతంగి టోల్ ప్లాజా వద్ద వీరిని పట్టుకున్నారు. వారి వద్ద రూ.27.70 లక్షల విలువైన 90 కిలోల గంజాయిని, కారును, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా వీరు ఈ డ్రగ్స్ అక్రమ రవాణా చేసినట్లు ఒప్పుకున్నారు. వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

తిరుమలగిరి మార్కెట్‌కు 1,283 బస్తాల వేరుశనగ

మద్దతుకు మించి రూ. 6,739 ధర

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ కాయ

తిరుమలగిరి జనవరి 23 : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 1,283 బస్తాల వేరుశనగ కాయ వచ్చింది. మద్దతు ధర క్వింటాకు రూ.6,739 కాగా గరిష్ఠంగా రూ.7,259 కనిష్ఠంగా రూ.5,909 పలికింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు అత్యధికంగా 1,283 బస్తాలు రావటం ఇదే మొదటి సారి. జనవరి నెలలో ఇప్పటి వరకు మొత్తం 228 మంది రైతులు 4,980 (1512 క్వింటాళ్లు)బస్తాలు వేరుశనగ తెచ్చారు. ఈ సీజన్ ప్రారంభంలో మద్దతు ధర రూ.5 వేలు ఉండగా క్రమంగా ధర పెరుగుతూ వచ్చింది. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలుకుతున్నది. తిరుమలగిరి మార్కెట్‌కు మంచి రవాణా సౌకర్యంతోపాటు మూడు జిల్లాలు జనగాం, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాకు అందుబాటులో ఉండటం వల్ల ఇక్కడికి ఎక్కువ రైతులు తమ పంటలు విక్రయించడానికి వస్తుంటారు.

నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

తీర్మానానికి మద్దతు తెలిపిన 13 మంది కౌన్సిలర్లు

అవిశ్వాసం నెగ్గిన అనంతరం మున్సిపల్ ఆఫీస్ వద్ద కౌన్సిలర్లు

నేరేడుచర్ల, జనవరి 23 : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు తీర్మానం చేయగా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా వైస్ చైర్మన్ శ్రీలత తన పదవికి, కౌన్సిల్‌కు రాజీనామా చేశారు. మిగిలిన 14 మంది కౌన్సిలర్లలో చైర్మన్ జయబాబుతోపాటు ఎక్స్ అఫీషియో ఓటర్లుగా ఉన్న రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ షేరి సుభాశ్‌రెడ్డి సమావేశానికి గైర్హాజరయ్యారు. మిగతా 13 మంది కౌన్సిలర్లు హాజరై చేతులెత్తి మద్దతు తెలుపడంతో అవిశ్వాసం నెగ్గినట్లుగా ఆర్డీఓ ప్రకటించారు. కాగా, బీఆర్ఎస్ కౌన్సిలర్లకు జారీ చేసిన విప్ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ జయబాబు ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. ఆ విషయంపై కలెక్టర్ చర్యలు తీసుకుంటారని, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇదిలాఉండగా, మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్త అరిగెళ్ల రవి చేతిలో ప్రమాదవశాత్తు బాణాసంచా పేలి చేతి వేళ్లు నుజ్జునుజ్జయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

రేపు ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్‌మేళా

నల్లగొండ రూరల్, జనవరి 23 : జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేటు కంపెనీల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్స్, టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ పలు పోస్టులకు నల్లగొండ పట్టణంలోని ఉపాధి కల్పన కార్యాలయ ఆవరణలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మంగళవారం పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, ఐటీఐ ఫిట్టర్, డిప్లొమా మెకానికల్, బీఎం, ఫార్మసీలు చదివిన 18-35 ఏళ్ల వయస్సు గల స్త్రీ ,పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25 న ఉదయం 10 గంటల వరకు ఉపాధి కల్పన కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్ 9951720856 ను సంప్రదించాలన్నారు.